www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం 18.02.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

కలంజ్యోతి, హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయన్నారు. అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.





# అర్హులందరికీ కార్డులివ్వండి

- రేషన్ కార్డులపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులు జారీ
- కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు

## తెలంగాణ హీరో కేసీఆర్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- ఉద్యమం కోసం ఊపిరిని కూడా లెక్కచేయని నేత
- ఎన్ని ఇబ్బందులు వచ్చినా నిలదొక్కుకున్నాడు




2లో

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

4లో



# తెలంగాణ హీరో కేసీఆర్



## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శుభాకాంక్షలు

కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రదాత.. బంగారు తెలంగాణ నిర్మాత, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కలంజ్యోతి, హైదరాబాద్:** కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేదని గుర్తుచేశారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

## కవిత ప్రత్యేక పూజలు

కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల వారి నివాసం సమీపంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆలయానికి వెళ్లిన కవిత.. తన తండ్రి ఆయురారోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించారు.





### జగిత్యాలలో..

**కలంజ్యోతి, జగిత్యాల :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా శ్రీకోదండ రామాలయంలో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు విద్య సాగర్ రావు, మాజీ మంత్రి రాజేశం గౌడ్, తాజా మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటి మాత శిశువు హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేశారు. తదుపరి ఎల్ రమణ తనయుడు ఎల్ కార్తీకేయ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, గంగాధర్ మాజీ ఏయంసి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ జెడ్పీటీసీ మహేష్, మాజీ కౌన్సిలర్లు అవారి శివకేసరి బాబు ,దేవేందర్ నాయక్, మాజీ సర్పంచులు లక్ష్మణరావు, ప్రవీణ్, రాజన్ నఅల్లాల, శశంకర్ నాడెపు, గంగారం,అంజన్న, ఆసిఫ్ l, ఆనంద్ రావు, వెంకటేశ్వర్ రావు, చింతాగంగాధర్, గంగాధర్, కిషోర్, ఎంపీటీసీలు చిత్తరి శ్రీనివాస్, లక్ష్మణ్, సన్నీత్ రావు హరీష్, కమలాకర్ రావు గంగారెడ్డి, ప్రతాప్ నీలి, రిజ్వాన్, ప్రణయ్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో..

కలంజ్యోతి, నర్సంపేట : కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మహారక్తదాన శిబిరంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరంతో పాటు.. పార్టీ ప్రతి కార్యకర్త మూడు మొక్కలు నాటి స్ఫూర్తినిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ఇచ్చే అటువంటి స్ఫూర్తి ముందు.. రాజనీతి ముందు.. ఎవరూ కూడా పనికి రారని చరిత్ర తెలియజేస్తుందన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పల్లెల్లో, పంట పొలాల్లో కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పలు చోట్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'గజ్వేల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు' అని ట్వీట్ చేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్టు సీఎం తెలిపారు.



### వనరిగారి శ్రీకాంత్ శుభాకాంక్షలు..

**కలంజ్యోతి, నర్సాపూర్ :** కేసీఆర్ కు నర్సాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు వనరిగారి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్రం కలను సాకారం చేసిన కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆ భగవంతుని వేడుకుంటున్నాను అని ఆయన తెలిపారు.

### చెన్నారావుపేటలో..

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నే వెంకన్న, మాజీ జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, క్లస్టర్ ఇంచార్జ్ కంది కృష్ణచైతన్య, కో ఆప్షన్ మాజీ మెంబర్ రఫీ, మండల కో ఆప్షన్ మెంబర్ గఫర్, మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, పీఏసీఎస్ మురహరి రవి, నమిడ్ల సురేష్, గ్రామ అధ్యక్షులు సాంబయ్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, జయరాం, కుసుమ నరేందర్, నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, మునుకుల సాంబయ్య, మూడు రమేష్, బోడ మురళినాయక్ పాల్గొన్నారు.




### నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

**కలంజ్యోతి, నర్సాపూర్ :** మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 'తెలంగాణ' అనే నినాదాన్ని దేశం మారుమూల వ్యాపింపజేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు, అపార భాగీరథుడు, మన భాగ్యనగరాన్ని ప్రపంచంలోని అతిపెద్ద ఐటీ హబ్ గా మార్చిన కార్యాసాధకుడు, తెలంగాణ తెలంగాణ జాతిపిత కేసీఆర్ కు జన్మదిన శుభాకంక్షలు అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### రుద్రంగిలో...

**కలంజ్యోతి, రుద్రంగి :** కేసీఆర్ జన్మదిన వేడుకలను రుద్రంగి మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వృక్షర్చనలో భాగంగా మొక్కలు నాటి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, వైస్ ఎంపీపీ పిసరి చిన్న భూమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి, మాజీ డైరెక్టర్లు దయ్యాల నారాయణ, తలారి నరసయ్య, మాజీ ఎంపీటీసీ మంచే రాజేశం, మాజీ వార్డు సభ్యులు చెప్యాల గణేష్, ఉప్పులుటి గణేష్, కొడగంటి శ్యాం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### రహీంఖాన్‌పేట్‌లో..

కలంజ్యోతి, ఇల్లంతకుంట : మండలంలోని రహీంఖాన్ పేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుస నరేష్, నాగుల సాయి, గదమీది ప్రశాంత్, బాలసాని హరీష్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ బిలవేణి, పర్శరాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### ములకనూరులో..

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** కేసీఆర్ జన్మదిన వేడుకలను ముల్కనూర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ జెడ్పీ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్, మండల అధ్యక్షుడు మండల సురేందర్, ఏనుగు సత్యవతి, సంగ సంపత్, శనిగరం సదానందం, తాళ్లపల్లి రాజయ్య, వల్లేపు సుధాకర్, అప్పని బిక్షపతి, రమేష్, గుడికందుల రాజు, కండె సుధాకర్, రాజనాచారి, చిరంజీవి, వెంకన్న, మాడుగుల అశోక్ పాల్గొన్నారు.

4 కలంజ్యోతి General News మంగళవారం 18.02.2025



## శంభులింగేశ్వర స్వామి జాతరకు బియ్యం వితరణ!

**కలంజ్యోతి ప్రతినిధి, రుద్రంగి :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీభవానిశంభులింగేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర రానున్న నేపథ్యంలో (మానాల) చింతామణి తండా గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు గుగులోత్ ప్రకాష్ నాయక్.. స్వామివారి కల్యాణం, జాతరలో పాల్గొననున్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమానికి 15 క్వింటాళ్ల బియ్యాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌ను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ రాజేందర్, వైస్ చైర్మన్ పిసరీ భూమయ్య, తుమ్ జలపతి, జక్కు మోహన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## రేపు మెగా కంటి వైద్య శిబిరం




**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండల కేంద్రంలో శంకర కంటి హాస్పటల్ ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం ఫిబ్రవరి 19న గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో కంటి చూపు సమస్య ఉన్న వాళ్లకు హాస్పటల్ యాజమాన్యం హైదారాబాద్ లోని శంకర హాస్పటల్ కి బస్ లో తీసుకొని వెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసి మళ్లీ గ్రామాలని తీసుకురానున్నట్లు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రాచర్ల బక్కయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. తన భూమి తనకు పట్టా చేయాలని రాచర్ల బక్కయ్య అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో వెళ్లి పురుగుల మందు తాగి హత్యకు పాల్పడ్డాడు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### నిర్మల్ కలెక్టర్ అభిలాష



**కలంజ్యోతి, నిర్మల్ :** విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి లెక్కలను విద్యార్థులచే చేయించారు. పరీక్షలు సమీపిస్తున్నందున ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సిలబస్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ ఒత్తిడి లేకుండా చదవాలన్నారు. విద్యార్థులందరూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. సబ్జెక్టుల్లో ఎటువంటి సందేహాలు ఉన్నా ఆయా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్, అదనపు కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలపై అవగాహన



**కలంజ్యోతి, జగిత్యాల :** రాష్ట్రంలో 'బేటి బచావో బేటీ పడావో' కార్యక్రమం నేటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భ్రూణ హత్యలపై జగిత్యాల జిల్లా సఖి కేంద్రం ఉద్యోగి శారద స్థానిక మహిళలకుకు అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ఇందిరానగర్ కాలనీలో అంగన్వాడీ సెంటర్ లో భ్రూణ హత్యలపై గర్భిణులు, మహిళలకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భ్రూణ హత్యలపై పీసీపీన్డీటీ 1994 లింగ నిర్ధారణ నిషేధ చట్టం ఉందని, భారతదేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని అరికట్టడానికే లింగ ఎంపిక పద్ధతులు, శిశువు గర్భంలో ఉన్నప్పుడే అబార్షన్ చేయడం, లింగ నిష్పత్తి తగ్గుదల, బాలికల సంక్షేమం, లింగ వివక్ష అంతం, బాలికల హక్కులపై అవగాహన కోసమే 2015 సంవత్సరం నుంచి బేటి బచావో బేటి పడావో పథకం వచ్చిందన్నారు. మహిళల గర్భధారణకు ముందు లేదా తర్వాత లింగ ఎంపిక పద్ధతులను ఉపయోగించడాన్ని నిషేధించారని, సెక్స్ సెలెక్టివ్ అబార్షన్ కోసం ప్రినేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్ దుర్వినియోగం కాకుండా నివారించడం, పిండం లింగాన్ని నిర్ణయించే ఉద్దేశంతో ఏ ప్రయోగశాల లేదా కేంద్రం లేదా క్లినిక్ అల్ట్రాసోనోగ్రాఫితో సహా ఏదైనా పరీక్షలను నిర్వహించకూడదని, గర్భిణులకు, ఆమె బంధువులకు పిండం లింగ పద్ధతులు సంకేతాలు లేదా మరో పద్ధతి ద్వారా తెలియకూడదు సీఏ మీడియా ద్వారా గాని లింగ నిర్ధారణకు సంబంధించిన ప్రకటనలు తెలిసేందుకు ఎవ్వరికీ అనుమతి లేదని వారికి వివరించారు. జగిత్యాల జిల్లా తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న 181, సఖి కేంద్రంలో అందించే ఐదు రకాల సేవలు గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ జానకి, సూపర్వైజర్ జ్యోతి మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, కౌన్సిలర్ మానస అంగన్వాడీ టీచర్స్, కాలనీ మహిళలు, గర్భిణులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ తవ్వకంపై కఠిన చర్యలు

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను ఆర్డీవో జివాకారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలోని శివారులో నిల్వచేసి ఉన్న డంపు ఇసుక రిచ్ పరిశీలించారు. డంప్ చేసి ఉన్న ఇసుకను వెంటనే సీజు చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవకార్ రెడ్డి, తహసిల్దార్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాపం స్రవంతి..

## కడుపులో బిడ్డతో సహా నిండు గర్భిణి మృతి

కలంజ్యోతి, మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన చెవులమద్ది స్రవంతి (29) అనే 8 నెలల గర్భవతి కడుపులో బిడ్డతో సహా సోమవారం కరీంనగర్ లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి... నెలవారి చెకప్ లో భాగంగా తను చూపించుకునే జగిత్యాలలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి స్రవంతి ఆదివారం వెళ్ళింది. అయితే హార్ట్ ప్రాబ్లంతో పాటు, కడుపులోని బిడ్డ ఎక్కువగా ఉమ్మనీరు తీసుకుంటుందని డాక్టర్ తెలిపారు. వెంటనే మెరుగైన చికిత్సకు కోసం స్రవంతిని కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించినప్పటికీ కడుపులోని బిడ్డ మృతి చెందాడు. వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీసిన కొద్దిసేపటికే పరిస్థితి విషమించి, స్రవంతి కూడా మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. కాగా, స్రవంతికి ఇప్పటికే కొడుకు, కూతురు ఉన్నారు.

# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

## పనులు ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ లో రూ.60 లక్షలతో ప్రధాన రహదారి రోడ్డు పనులను కార్పొరేటర్ కొలుకుల జగన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు జైహింద్, వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, దత్తాత్రేయ, అంజయ్య నగర్ సొసైటీ అధ్యక్షుడు శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు విట్టల్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, నాగరాజు, నాని, జై క్రిష్ణ, యాదగిరి, మనోజ్, రాజు, సాయిలు, ఆజం, ఖలీల్, ముంతాజ్ అలి, సంతోష్, ప్రభాకర్ విఘ్నేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో సోమవారం సాయంత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దారి, దూరం, పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు పట్టే సమయం తదితర అంశాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీల్ చైర్, ర్యాంపు వంటి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పోలింగ్ సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది సామాగ్రి తరలింపునకు సంబంధించిన వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలను తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి మరోసారి శిక్షణ నిర్వహించి, నమూనా ఎన్నికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం ఎ రజాక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.